---

పిల్లో పిసినారి పిల్లో ఓ ముద్దియ్యరాదే పిల్లా.. ||3||
ఓసారి నువ్వే ఒళ్ళోకి వస్తే తరుగన్ని అవుతాదే నీతాత ముల్లె
బావో అయ్యొబావో ఓబావో బద్మాషుబావో నీ ఏషాలు నాకాడకావో
బావో బద్మాషుబావో నీ ఏషాలు నాకాడకావో

సందిస్తె వస్తావు నా ఎంట పడతావు సందేళ సీమల్లే కుట్టేసిపోతావు  పిల్లో ఓపిల్లో  బావో  బావా
పున్నాల ఎన్నెలలోన తానాలు ఆడేటి యేల ఆ సున్ని పిండల్లే జాణా నీ ఒళ్ళు నేనంటుకోనా
జల్లల్లె సల్లంగ మొన్న రొయ్యల్లె సెయ్యొటి నిన్న గిల్లితె నాబుగ్గ పైన అల్లాడిపోతిని కానా
రాగాల నావ నువ్వయితే నీకు రంగేళి తెరసాప కానా..రాకయ్యో మీద పడకయ్యో కోరమీసాల సొరసపలాగా
వయ్యారి కడవా ఓ పూల పడవా వలయేస్తె పరిగల్లె నా ఒళ్ళో పడవా
బావో అయ్యొబావో ఓ బావో బద్మాషుబావో నీ ఏషాలు నాకాడకావో
పిల్లో పిసినారి పిల్లో ఓ ముద్దుయ్యరాదే పిల్లా

హైలెస్సా కెరటాల మీన తెలతెల్ల నురుగల్లె రానా
లేలేత కలువాలు అయినా నీ పాదాలు  ముద్దాడుకోనా
ముద్దాస ఎరవేస్తు వున్నా బుద్ధింక ఎరగానిదైనా సిన్నారి సిరపక్కెనేనా నీ గాలంకి నేచిక్కుతానా
ఎందుకే కన్నుగీటితే బెదురు పీతల్లే దూరేవు కలుగూ ఒంటిగా సేత సిక్కితే పైడి ఒంటికి పెడతావు నలుగూ
నువ్వొప్పుకున్నా తప్పించుకున్నా నీ కొప్పుపూనేను కొరమీనకూన
బావో అయ్యొ బావో ఓ సింగారిబావో నీమనసే బంగారం లేవో
హెయ్ బావో సింగారి బావో నీ మనసే బంగారం  లేవో
బావో  సింగారి బావో నీ మనసే బంగారం  లేవో
ఓ తాళి కడితే  నీ దాన్ని అవుతా మనువాడి నీకే ముద్దిచ్చుకుంటా
పిల్లో ఓ పిల్లో ఎయ్ బావో బావా బావ ఆహ బావోయ్  ఓహో బావో బావ

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy